


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 31 జులై 2025 పేజీలు 8


## ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూసిన వారి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పండగ వాతావరణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- రేషన్ కార్డుతో పేదలు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని, అభివృద్ధిలోకి రావాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా ఘన్పూర్ మండల కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, గృహలక్ష్మి పథకంతో అర్హులైన వారందరికీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వడమే కాకుండా గతంలో వారు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేసి వారికే అండగా నిలిచిందన్నారు. యువత కోసం దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడు నాణ్యమైన సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. మిగిలిన పెండింగ్ స్కీం లను కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి బీసీలకు రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్నారని ఇందుకోసం కేంద్రంపై ఒత్తిడి కూడా తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇప్పుడు ఖిల్లా ఘనపూర్ లో 3489 మంది లబ్ధిదారులతో 520 కొత్త రేషన్ కార్డులను పంపిణీ

మిగతా 2లో



## దేవరకద్ర మునిసిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

### - ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మున్సిపాలిటీనీ. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు.దేవరకద్ర మండల. మున్సిపాలిటీకి చెందిన రేషన్ కార్డ్ లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నరు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాల్సిన అవసరం ఉన్న అనాలోచితంగా, కమిషన్ల కక్కుర్తికి దేవరకద్ర పట్టణంలో రైల్వే బ్రిడ్జి నిర్మించి దేవరకద్ర పట్టణాన్ని రెండుగా చీల్చి దేవరకద్రను అధోగతి పాలు చేశారని గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే.మండిపడ్డారు. దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాలని గతంలో రైల్వే అధికారులను కలిసి విజ్ఞప్తి చేశామని, నేడు ఉదయం మరోసారి రైల్వే అధికారులతో మాట్లాడడం జరిగిందని, ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ త్వరలో అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించిన సర్వేను పూర్తి చేస్తామని తెలియజేసినట్లు చెప్పారు. పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో

మిగతా 2లో

## ప్రజా ఆరోగ్యమే – ప్రభుత్వ లక్ష్యం

### - క్విడ్ ఆక్సిజన్ ప్లాంట్, వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్, వెయిటింగ్ హాల్‌ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు. 2 కోట్ల 60 లక్షల వ్యయంతో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ను రిబ్బన్ కటింగ్ చేసి ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగినది. వెయిటింగ్ హాల్లో, న్యాయ వైద్యశాస్త్రం విభాగంను ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించరు. ఎమ్మెల్యే కి జిల్లా కలెక్టర్ కి హాస్పిటల్ డాక్టర్స్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేయడంతో సీఎంకి వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. గద్వాల ప్రాంతంలోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఆసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించడం జరిగింది. ప్రజలకు ఆక్సిజన్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. భవిష్యత్తులో గద్వాల ఆసుపత్రిలో మరింత అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

మిగతా 2లో

## కోటకొండ పిహెచ్‌సీ పనితీరుపై కలెక్టర్ అసహనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అసహనం వ్యక్తం చేశారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ చాలా తక్కు వ ఉండటం గమనించిన కలెక్టర్ అక్కడి డాక్టర్ ను వివరణ కోరారు. అలాగే ఎన్‌సీడీ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈడీడీ ఎన్ని ఉన్నాయని ప్రశ్నించా రు. దాదాపు 6 వేలకు పైగా జనాభా కలిగిన ప్రాంతంలో గత మార్చి, ఏప్రిల్ నెలలో ఒక్క డెలివరీ కాలేదని రిజిస్టర్‌ను చూసి కలెక్టర్ అవాక్కయ్యారు.ఈడీడీ అప్ డేట్ లేకపోవడం, జూలై నెలలో కేవలం రెండు డెలివరీలు మాత్రమే జరిగాయని తెలిసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం చేసుకునేలా మహి ళలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. పీ హెచ్ సీ పరిధిలోని 10 సబ్ సెంటర్ల కు గాను 16 మంది డాక్టర్లు ఉన్నా ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎందుకు విజిట్ చేయడం లేదని డాక్టర్ ను ఆమె ప్రశ్నించారు. ఏఎన్‌సీ, టీబీ, ఎన్‌సీడీ కార్యక్రమాల తీరు సక్రమంగా లేదన్నారు. పీహెచ్‌సీ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయని ఆరా తీసిన కలెక్టర్ ప్రతీ గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లె ట్లు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. టాబ్లెట్లు నిల్వ ఉన్నా ఎందుకు ఇవ్వడం లేద ని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమ యంలో ఆస్పత్రి రిజిస్టర్లు అందుబాటులో లేకపోవడం పై వైద్య సిబ్బందిని నిలదీశా రు. సూపర్ వైజర్ కు ఫోన్ చేసి బీరువాలో ఉన్న రిజి స్టర్లను తీసుకోవడం పై కలె క్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతీది సూపర్‌వైజర్‌పై ఆధారపడితే ఎలాగని ప్రశ్నించారు. ఆస్పత్రికి వచ్చిన రోగుల తో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. గవద బిళ్ళల రుగ్మత తో బాధ పడు తున్న ఓ చిన్న పిల్లాడిని చూసిన కలెక్టర్ వెంటనే ఆ పిల్లాడికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ ను ఆదేశించారు. వ్యాక్సిన్ల ను కిట్లల్లో పెట్టడం చూసిన కలెక్టర్ ఐ ఎల్ ఎఫ్ మిషన్ లేదా అని డాక్టర్ ను ప్రశ్నించ గా షాట్ సర్క్యూట్ వల్ల మిషన్ చెడిపోయిందని వైద్య సిబ్బంది సమాధానం ఇవ్వ డంతో మరీ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని మండి పడ్డారు. పనితీరు మార్చుకో వాలని వైద్య సిబ్బందిని

మిగతా 2లో

## ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూసిన వారి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లపాటు రేషన్ కార్డులను ఇవ్వడం విస్మరించిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని దీనికి లాస్ట్ డేట్ అనేది లేదని ఎప్పుడైనా అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను పొందడానికి సులువు అవుతుందని, కాబట్టి పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో పేదలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారికి లబ్ధి చేకూరనుందని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందడానికి రేషన్ కార్డు అవసరం కాబట్టి ఇప్పుడు రేషన్ కార్డుల పంపిణీ ద్వారా కార్డులు తీసుకున్న వారందరూ ప్రభుత్వ పథకాలను పొందవచ్చని కలెక్టర్ గుర్తు చేశారు. అందులో భాగంగానే ఈరోజు ఖిల్లాఘన్పూర్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, ఖిల్లా ఘన్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు విజయ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల బైపాస్ ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రమంత్రి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూ బ్‌నగర్ జిల్లా జడ్చర్లలో బైపాస్ ఏర్పాటుకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ ఎంపి డి కె అరుణ, మహబూ బ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనుపల్లి అనిరుధ్‌రెడ్డితో కలిసి బుధవారం న్యూఢిల్లీలోని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్, జడ్చర్లలలో ట్రాఫిక్‌సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, జడ్చర్ల బైపాస్ పూర్తి అయితే ఈ రెండు నగరాలలో ట్రాఫిక్ సమస్యలు తొలిగి పోతాయని రెండు నగరాలు అభివృద్ధి చెందడాని ఎక్కువ అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి వచ్చే బడ్జెట్ లో కేటాయింపులు చేయిస్తామని హామి ఇచ్చారని, జోన్‌స్టడీ చేసి డిపిఆర్ తయారు చేయాలని సూచించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు.

## శిథిలావస్థలో పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంత్రి జూపల్లి పట్టించుకోరా?



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకొని వర్షం వస్తే ఎప్పుడు కుప్పకూలుతుందోనని భయాందోళనలో ఉద్యోగులు, ఆసుపత్రికి వచ్చే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనీసం విద్యుత్తు మరమ్మతుల గూడా నోచుకోవటం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆసుపత్రిలో లైట్లు వేస్తే మినుకు, మినుకు మంటూ వెలుగుతున్నాయని తెలిపారు. ప్రజా పాలనలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు. వైద్యశాలలో ఖాళీ పోస్టులు ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలు వాన నీటిని చూసి తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలంటున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా మండల ప్రజలకు ఎలా వైద్యం అందుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆస్పత్రికి వెళ్లాలంటే భయంగా ఉందని తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఆస్పత్రికి వెళ్లాలంటే కనీసం రోడ్డుపై ఆసుపత్రి సూచిక లేదని ఇప్పటివరకు ఎందుకు సూచికను ఏర్పాటు చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి నూతన ఆసుపత్రికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవరకద్ర మునిసిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)



ఒక డిగ్రీ కాలేజ్‌ను తీసుకు రాలేదని, హాస్పిటల్‌ను నిర్మించలేదని, కోర్ట్‌ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, వారం రోజుల్లో కోర్టు ఇక్కడికి రాబోతుందని అన్నారు. పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఇటీవల బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిటీ సంబంధించి అధికారులు స్థల పరిశీలన చేశారని త్వరలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ఇక్కడ ఏర్పాటు అవుతుందని, 20 కోట్ల నిధులతో దేవరకద్ర మున్సిపాలిటీని అభివృద్ధి చేసి, దేవరకద్ర మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర పక్రియ అని అన్నారు. పదేళ్లలో బిఆర్‌ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు.తదనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో .దేవరకద్ర. కౌకుంట్ల. మండలాలు మరియు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు అధికారులు. మండల అధ్యక్షులు కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ పిహెచ్‌సీ పనితీరుపై కలెక్టర్ అసహనం

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కోటకొండ గ్రామంలోని బ్రాహ్మ ణ వాడలో శీలం రాజేశ్వరి అనే లబ్ధిదారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూ రు అయ్యాయని? ప్రస్తుతం ఎన్ని పునాది, లెంటల్, స్లాబ్ స్థాయిలో ఉన్నాయని అధి కారులను అడిగి తెలుసుకు న్నారు. అయితే గ్రామానికి మొత్తం 31 ఇండ్లు మొదటి విడతలో మంజూరు కాగా, 28 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యా యని, వివిధ కారణాలతో మిగతా ఇండ్లు ప్రారంభించ లేదని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు బేస్ మెంట్ లెవ ల్ ను పూర్తి చేసుకుంటేనే డబ్బులు ఖాతాలో జమ అవుతాయని ఆమె తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన సంపత్ కుమార్



**ఐజ మేజర్‌న్యూస్:** అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కోయిల్ దీన్నే గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ గడిచిన పదేళ్ల టిఆర్‌ఎస్ పరిపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇళ్ళను అర్హుడైన ప్రతి పేదవానికి అందజేసిందని, పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజాపాలన యొక్క ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది ప్రభుత్వమని, ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడమే కాకుండా వెన్ వెంటనే వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని, అందుకుగాను లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి కి మరియు సంపత్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ వెంట అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్ కిసాన్ సెల్ అధ్యక్షులు కుంకల నాగరాజు గారు,కోయిల్ దీన్నేకాంగ్రెస్ నాయకులు శశి రెడ్డి,తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి సొంతింటి కలను నేరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నదని, అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మండలంలోని అప్పాయి పల్లి గ్రామం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చి వారు సొంతింట్లో జీవించాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశాల వారీగా అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూములను నిర్మించి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. పదేళ్లుగా నిరుపేదలు ఇందిరమ్మ పథకం కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు పలుమార్లు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించారని అన్నారు.పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే - ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వం మొట్టమొదటి లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటును గద్వాల ప్రాంతానికి కేటాయించడం జరిగింది. ప్రజలకు అన్ని సమయాల్లో ఆక్సిజన్ ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుంది అదేవిధంగా అన్ని రకాల రోగాలకు సంబంధించిన వైద్య సదుపాయాలు కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని. ఆస్పత్రిలో వెయిటింగ్ హాలును, సీసీ రోడ్డు నిర్మాణంలో పూర్తి చేసుకోలేదని అదేవిధంగా భవిష్యత్తులో ఆస్పత్రిలో మరింత అభివృద్ధి చెందిన విధంగా కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, శ్రీను ముదిరాజ్, సుధాకర్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు నాయకులు గోవిందు ధర్మ నాయుడు, ఉరుకుందు, చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్ నాగేంద్ర యాదవ్, జానకి రాములు, ఓం ప్రకాష్ ప్రవీణ్, వీరేష్, గాంధీ, ప్రవీణ్ మోహన్ యాదవ్ , మొయినుద్దీన్, జిల్లా ఆస్పత్రిలో వైద్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి పౌరహక్కులను కాపాడుకోవాలి



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తి పౌర హక్కులను కాపాడుకోవాలని, ఎస్ఐ,శేఖర్ రెడ్డి ఆర్ఐ,హైమద్ తెలిపారు. మండల పరిధిలోగాధిర్యాల్ గ్రామంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,పౌరులకు ఉన్న తమ హక్కులను అందరు కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు .గ్రామంలో ప్రతి ఒక్కరూ అన్ని కులాలవారీగా మతాల వారిగా కలిసి ఉండాలని సూచించారు. ముఖ్యంగా విహాలలో ఆలయాల్లో అన్ని వర్గాలవారు కలిసి ఉండాలని సూచించారు.మతాలను అందరూ గౌరవించుకోవాలని,హొటల్లో రెండు గ్లాసుల పద్ధతి ఉండరాదు అన్నారు. అంటరాని తనం ఎక్కడైతే ఉంటుందో అక్కడ అరాచకాలు అల్లర్లు ఉంటాయని అలాంటి వాటికి కావీయకుండా అందరూ కలిసి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హాజీ ఉన్నారు.

## కాంగ్రెస్ పటిష్టతలో యువత భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

### - జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైన డా. శ్రీనివాస్ రాథోడ్‌కు సన్మానం



**లింగాల, మేజర్‌న్యూస్:** సమాజానికి మార్గదర్శకులైన యువత కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో భాగస్వాములు కావాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైన మండల పరిధిలోని ధారారం గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా అప్పాయిపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ పేదల అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ యువతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూవారి ఎదుగుదలకు చేయూతనంది స్తున్నదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అంకితభావంతో పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం గతంలో యువజన కాంగ్రెస్ లో పని చేసిన వారేనని గుర్తు చేశారు. యువతకు అండగా నిలిచి వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలన అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో యువత విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచి మద్దతునిచ్చే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తనను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎంతగానో ప్రోత్సహించి యువజన కాంగ్రెస్‌లో అంచెలంచెలుగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులుగా పనిచేయడానికి అవకాశం కల్పించారని జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ గుర్తు చేశారు. అందరి అభిమానంతో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న తనను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికకు సహకరించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగమైన యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొడవలు సమాజాభివృద్ధికి ఆటంకం : డీఎస్పీ వెంకటేశ్వర్లు



**పాలమూరు మేజర్‌న్యూస్:** గొడవలు, తగాదాలు పెట్టుకోవడం వల్ల సమాజ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా భద్రత - పోలీసు బాధ్యత అంశం పై ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలు, యువకులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను అందించేందుకు కృషిచేస్తున్నామని, చట్టాలపై అవగాహన కల్పిస్తూ, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం అంశాలపై వెల్లడించారు. "రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారని అది జీవితాంతం మచ్చ గా మిగిలిపోతుందన్నారు. "ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బైండోవర్ "కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. "మహిళల పట్ల గౌరవంగా మెలగాలని, వేధింపులకు దిగేవారికి శిక్షలు తీవ్రంగా ఉంటాయన్నారు. "సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, "డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట వంటివి జీవితాలను నాశనం చేస్తాయన్నారు "రోడ్డు భద్రత పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడప వద్దన్నారు. వన్ టౌన్ ఇనస్పెక్టర్ అప్పయ్య, ఎస్ఐ లు శీనయ్య, రషీద్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుజాత, ఏఎస్ఐ మహమ్మద్ ఆరిఫ్ నవాజ్, సిబ్బంది. కాలనీవాసులు, యువకులు, విద్యార్థులు ఉపాధ్యాయులు సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజు ఏహెచ్‌టియు షి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి పరిషత్ వల్లనే తెలంగాణ విముక్తి

### - టీజీవీపి రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం అనిరుద్ రాజు



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మహా ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండావిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్నాకరం అనిరుద్ రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డ ఉస్మానియా యూనివర్సిటీ లో ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ విద్యార్థుల ఆశయాలను నిలబెట్టింది ఆంధ్ర పాలకుల మెడలు వంచి నీళ్ళు నిధులు నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు ఆసరాగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు తెలంగాణ విద్యార్థి పరిషత్ నాటి నుంచి నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు. టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య %-% ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు %-% ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య %-% ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు %-% ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీ, జిల్లా కార్యదర్శి కేదార్నాథ్ ,జిల్లా ఉపాధ్యక్షులు సాయి, పట్టణ అధ్యక్షులు శివ, కార్యదర్శి దేవి ప్రసాద్, శ్రీమన్, విజయ్, చందు, లక్ష్మీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడి మరియు పిఈటి అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులతో తెలంగాణ పిడి మరియు పిటి నూతన కమిటీని మరియు సర్వ సభ్య సమావేశాన్ని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన బాడిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్ నిరంజన్ యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం .పాండు, మహిళా అధ్యక్షులుగా స్వరూప, మహిళా ప్రధాన కార్యదర్శిగా అరుణ ,జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీగా పురం చందు, కోశాధికారిగా నరేందర్‌ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు ఈ నూతన బాడీ ఎన్నిక తర్వాత జిల్లా విద్యాధికారి ఏ .రమేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులకు పాఠశాల స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాబీర్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణ గౌడ్ ఎలక్షన్ అధికారి రావడం జరిగిందని జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల పట్ల తమ సంఘం అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్య పట్ల స్పందించి పనిచేస్తామని వాయమ ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారన్నారు ఇట్టి సమావేశంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య , నాగేశ్వర్ ,జగన్, వెంకటేష్, సూర్యనారాయణ, రమేష్, వెంకటయ్య, సత్యనారాయణ, సరోజ, అనిత, లక్ష్మి, సంధ్యారాణి, భారతి, వెన్నెల అశోక్ ,విజయ్ కుమార్, సుభాషిని, ప్రకాష్, పద్మ, అనిత, విజయ్ ,మల్లేష్ భాస్కర్ పాల్గొన్నారు.

## ఎర్రకుంటలో హద్దురాళ్ల మాయం...!

**బాలానగర్, మేజర్‌న్యూస్:** బాలానగర్ గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 6లో 4-33 గుంటల భూమిని 18 జూలై రోజు రెవెన్యూ అధికారుల సమక్షంలో ? మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్వే చేసి హద్దులు గుర్తించి రాళ్లను పాతడం జరిగిందనీ కానీ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఎర్రకుంట భూమిలో గుర్తించిన హద్దురాళ్ళని దొంగతనంగా తొలగించడం జరిగింది. బాలానగర్ గ్రామంలో ఇలాంటి అక్రమాలు దౌర్జన్యాలు చేయడం దారుణమని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలానగర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కేవీ మధు మరియు కరాటే రవికుమార్ తదితరులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి సంఘం అధ్యక్షులు %ఖ% మధు, ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ మండల కార్యదర్శి కరాటే రవికుమార్, శ్రీను వాసులు, కృష్ణయ్య, ప్రశాంత్, చంటి, అశోక్, పాల్గొన్నారు.

## చెంచు పెంటల్లో చెంచులకు మందులను పంపిణీ చేసిన వైద్యులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పీఎం జాన్సన్ ఆధ్వర్యంలో బుధవారం చెంచు పెంటలైన కొల్లం పెంట కొమ్మన్ పెంట లలో చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మోహన్ పాల్ నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, స్టాఫ్ నర్స్ కావ్య అసిస్టెంట్ ఆంజనేయులు,స్వామి, మరియు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ జాన్సన్,ఏఎన్ఎం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## వటవర్లపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై బెల్ట్ ప్రధానోపాధ్యాయులు పంపిణీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరికీ ప్రధానోపాధ్యాయులు తనసొంత ఖర్చులతో బుధవారం విద్యార్థులందరికీ టై బెల్టులు బ్యాడ్జీలు ఏపిపిసి బాలకృష్ణ మ్మ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి లాల్‌తోపాటు ఉపాధ్యాయురాలు ఎస్ శ్రీలత, కుమారి ఏ. శ్రీవాణి, అంగన్వాడి టీచర్ పార్వతమ్మ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నాబార్డ్ అధికారుల తనిఖీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నాబార్డ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నాబార్డ్ ఏజిఎం. శ్రీనివాస్ రావు, మేనేజర్ స్వప్నిల్, డీసీసీబీ ఏజిఎంలు దయాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మేనేజర్ రవి కుమార్ గత ఆర్థిక సంవత్సరం లావాదేవీలు, రికార్డులను పరిశీలించారు. సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్ రావు, సీఈవో రవీందర్ రావులతో వివరాలు తెలుసుకున్నారు. అలాగే, రికార్డు రూమ్, లాకర్ రూమ్, ఎరువుల గోదాములను తనిఖీ చేశారు.

## నేడు ఎమ్మెల్యే కొత్త రేషన్ కార్డులు పంపిణీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డును వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి గురువారం నాడు పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ పాండు నాయక్ తెలిపారు గోపాలపేట రేవల్లి ఏదుల మండలానికి సంబంధించిన లబ్ధిదారులు మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ దగ్గరకు ఉదయం 10 గంటలకు రావాలని అక్కడ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్‌న్యూస్‌:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన నూతన గృహప్రవేశానికి వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు ఏదుల మండల పరిధిలోని చీరకపల్లి శివారు గాంధీనగర్లో కాలనీలో రేణుక ఎల్లయ్య దంపతులు కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజర నూతన వస్త్రాలు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ప్రతి ఒకరికిరాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ ఇల్లుఅందజేస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల నెరవేరబోతుందని తెలిపారు గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో సొంత ఇల్లు లేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు కొత్తగా ఇందిరమ్మఇల్లు నిర్మించుకున్న వారికి నూతన వస్త్రాలు అందజేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చారు మంజూరైన లబ్దిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి రేవల్లి కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడువాడాల పర్వతాలు గోపాల్ యాదవ్ తదితరులుపాల్గొన్నారు.

## శ్రీ గెల్వ లాంబ మాత జాతర వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**వంగూరు మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రంలోని శ్రీ గెలవలాంబ మాత జాతర వాల్ పోస్టర్లను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విడుదల చేశారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని శ్రీ గెలవలాంబ మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చేనెల 13వ తేదీ నుండి నిర్వహించే శ్రీ గెల్వలాంబ మాత జాతరను పురస్కరించుకొని వాల్ పోస్టర్లు కరపత్రాలను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు అధికారులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న కవులు రచయితల డైరెక్టరీ ఆవిష్కరణ సభ

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆగస్టు 3న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కవులు, రచయితల డైరెక్టరీ 2025 ఆవిష్కరణ సభ నిర్వహించనున్నామని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి ఖాజా మైనుద్దీన్, కొప్పోలు యాదయ్య,ప్రచార కార్యదర్శి ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటలకే సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎండి కాజా మైనుద్దీన్ అధ్యక్షతన జరగనున్న సభకు ముఖ్య అతిథి, ఆవిష్కర్తగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఆనందచారి, విశిష్ట అతి థులుగా జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు ప్రముఖ సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, ఆత్మీయ అతిథిగా వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాదేపల్లి వెంకటయ్య గౌడ్ హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీ వేత్తలు, కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు. మధ్యాహ్నం భోజన వసతి సదుపాయం ఉంటుందని వారు తెలిపారు.

## ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్‌:** భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పై తహసిల్దార్, డి.టి ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు? ఎంతమందికి నోటీసులు జారి చేశారు. సక్షేషన్ ఎన్ని పరిష్కరించారు మిగిలిన దరఖాస్తుల పై తీసుకున చర్యలు ఏంటని ప్రశ్నించారు. నోటీసులు జారి చేయాల్సిన వారికి త్వరగా నోటీసులు పంపించాలని అదేవిధంగా కలెక్టర్ లాగిన్ కు పంపించాల్సినవి సైతం త్వరగా పంపించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులు పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు తహసిల్దార్ చాంద్ పాషా, డి.టి ఉన్నారు.

# నానో యూరియానే నయం

**- ద్రవరూప యూరియాతో పైరుకు మేలు**
**- తగ్గనున్న సాగు ఖర్చు.. పెరగనున్న దిగుబడి**
**- ఏఓ సుదర్శన్ గౌడ్**





**కృష్ణ మేజర్‌న్యూస్‌:** మండలంలో ఖరీఫ్ సాగు ఊపందుకుంది. వివిధ పంటల్లో దశలవారీగా ఉపయోగించే యూరియా కొరత రైతులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో అధికారులు గుళికల యూరియాకు బదులుగా నానో (ద్రవరూపం) యూరియాను వాడాలని చెప్తు.. కలిగే ప్రయోజనాలు, ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడి వస్తుందని, రవాణా సులభమవుతుందని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఇప్పుడిప్పుడే రైతులకు నానో యూరియా వాడకానికి ముందుకు వస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. గుళికల యూరియా కంటే నానో ధర తక్కువే నానో యూరియా ఒక్క బాటిల్(500 మి.లీ) 45కే జీల బస్తా గుళికల యూరియాతో సమానమని పేర్కొన్నారు. 45 కిలోల యూరియా బస్తా ధర రూ.270 కాగా, అరలీటర్ నానో యూరియా రూ.225కే లభిస్తుంది. నత్రజనిని అందించే ఈ ఎరువు ద్వారా మొక్కల్లో పచ్చదనం, చురుకైన పెరుగుదల వస్తుం దన్నారు. పంటలకు నత్రజనిని అందించేలా రైతులు గుళికల యూరియాను 2-3 సార్లు వేస్తున్నారు. ఇందులో నానో యూరియా బాటిళ్లు నత్రజనిని 30-50 శాతమే పంట వినియోగించు కుంటుంది. మిగతాదంతా వృథా అవుతోంది. నేల, గాలి, నీటిని కలుషితం చేస్తుంది. అదే నానో ఎరువు వాడకంతో ఇలాంటివి జరగవని అధికారులు పేర్కొంటున్నారు. బహుళ ప్రయోజన కారిగా నానో నానో యూరియా కణాలు చిన్నవిగా ఉండడంతో పంటకు 80శాతం కన్నా ఎక్కువగా చేరుతుంది. మొక్కలకు నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ పెంచుతుంది. వేర్లలో కణజాలం వృద్ధికి ఉపయోగపడు తుంది. సంప్రదాయ యూరియాతో పోలిస్తే 50శాతం, అంతకంటే తక్కువ అవసరం అవుతుం డటంతో రైతులకు ఖర్చు భారం తగ్గుతుంది. 500 మి.లీ నానో యూరియా బాటిల్ సులభంగా ఎక్కు డికైనా తీసుక వెళ్లవచ్చని అన్నారు. ఇది లీటర్ నీటికి 2-4 మి.లీ. కలిపి పంట చురుకైన ఎదు గుదల దశలో ఆకులపై నాప్సాక్ స్ప్రేయర్, పవర్,ఫూమ్ స్ప్రేయర్, లేదా డ్రోన్ ద్వారా పిచికారి చేయాలి. ఎకరాకు లీటర్ నానో యూరియా సరిపోనుండగా, పంట వేసిన 20-25 రోజుల్లో ఓసారి, మరో 20-25 రోజుల తర్వాత మరోసారి పిచికారీ చేయాలి. ఈ యూరియా ద్రవరూపంలో ఉండటంతో ఆకులపై పిచికారీ చేసినప్పుడు రంధ్రాల ద్వారా సులభంగా మొక్క అన్ని భాగాలకు చేరుకుంటుంది.

**●అధిక దిగుబడి పెరుగుతుంది.** గుళికల ఎరువు కంటే నానో ఎరువులు చాలా మేలైనవి, లాభదాయకం. వరి నాటుకు ముందుగా ఒకే సారి నానో డీఏపీని పొలంలో పిచికారీ చేయాలి. అలాగే నానో యూరియాను లీటర్ నీటికి 2మి.లీ లేదా 4మి.లీ చొప్పున కలిపి మొదట పంట పెరుగు దశలో, తర్వాత నెలలోపు పూత దశ లో పిచికారీ చేయాలి. దీంతో పంట దిగుబడి పెరుగుతుంది.

**- ఏఓ సుదర్శన్ గౌడ్ కృష్ణ మండలం**

## విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల



**కె.టిదొడ్డి మేజర్‌న్యూస్‌:** మండలంపరిధిలోని పాతపాలెం గ్రామంలో శివాలయం నూతన దేవాలయంలో శివలింగం, నందీశ్వరుడు గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారిని దర్శించుకోవడం జరిగినది. ఎమ్మెల్యే కి గ్రామస్తులు, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... హిందువులకు పవిత్రమైన మాసం శ్రావణమాసంలో దేవాలయం లో నూతన విగ్రహం ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషమని అన్నారు. ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పు బడుతుంది గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారో. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో గ్రామం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పం జరిగింది. ఆ శివుని ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం రైతులు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు యంకన్న గౌడ్, చంద్రశేఖర్, ఉరుకుందు యుగంధర్ గౌడ్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎంపీపీ జె.విజయకుమార్



**ధరూర్ మేజర్‌న్యూస్‌:** గట్టు మండలం ముచ్చోని పల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొని పూలమాల వేసి తదనంతరం అక్కడ జరిగిన సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో కలిసి పాల్గొని మందకృష్ణ మాదిగని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎంపీపీని పూలమాలలతో సన్మానించారు. మాజీ ఎంపీపీ జే.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డా:బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ముచ్చోని పల్లి గ్రామంలో ఏర్పాటు చేసుకొని ఆవిష్కరించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ రోజున అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఫలాలు అనుభవిస్తు న్నారంటే అది అంబేద్కర్ రాసినటు వంటి రాజ్యాంగ ద్వారానేనని అన్నారు. సమాజంలోని అన్నివర్గాల ప్రజల కోసం కులాలకు,మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అందించిన మహానుబావుడు అంబేద్కర్ అన్ని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ నాయకులు మిట్టదొడ్డి మాజీ సర్పంచ్ షఢిక్ సోమశేఖర్ ఆంజనేయులు ఎస్పీ ప్రసాద్ వీరేష్ వెంకటన్న పుల్లయ్య దానప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



**వంగూరు మేజర్‌న్యూస్‌:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బిజెపిమండల ఎన్నికల ఇన్చార్జి కుందేల సైదులు యాదవ్ అన్నారు. ఆయన బుధవారం బిజెపి మండల అధ్యక్షులు గున్న ఆనంద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి గ్రామంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ప్రజలు నరేంద్ర మోదీ చేసినటువంటి అభివృద్ధి పనులను చూసి భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైంద న్నారు. ప్రతి గ్రామంలో ప్రధానినరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కార్యకర్తలందరూ స్థానిక ఎన్నికలలో సమిష్టిగా పనిచేసి విజయం సాధించాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బలుమూరు జానకిమండల ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్ రెడ్డి సిలివేరు సైదులునాయకులు నవీన్ రెడ్డి సైదులు శ్రీకాంత్ చారిమల్లేష్ యాదవ్ ఆంజనేయులు వెంకటయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన అంగన్వాడి టీచర్లకు గౌరవ వేతనం ఇప్పించండి

### - ఎమ్మెల్యే మేఘా రెడ్డికి విజ్ఞప్తి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** 2024 సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్ లు గా విధులు నిర్వహించిన అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం డబ్బులను వెంటనే మంజూరు చేయాలని అంగన్వాడి టీచర్లు బుధవారం ఎమ్మెల్యే తుడి మేగారెడ్డికి పెద్దమందడిలో వినతిపత్రం అందజేశారు. ఏడాదిన్నర కావస్తున్న పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న గౌరవ వేతనం మంజూరు చేయడం లేదని వారు ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నమ్మ. సువర్ణ. రాఘవేంద్రమ్మ. రమాదేవి. భాగ్యలక్ష్మి చిట్టెమ్మ. తదితరులు ఉన్నారు.

## నేడు కానుకుర్తికి ఎమ్మెల్సీ కవిత రాక



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కానుకుర్తి గ్రామానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం ఉదయం 11:00 గంటలకు వస్తున్నట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాపన్ పల్లి గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.నారాయణ పేట్ – కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేస్తున్న సందర్భంగా కానుకుర్తి రిజర్వాయర్ లో దాదాపు 800 ఎకరాలు భూములు పోతున్నాయని మొత్తం ప్రాజెక్ట్‌లో 1957 ఎకరాలు భూములు కోల్పోతున్న రైతులు ఉన్నారని తెలిపారు.రైతులకు మద్దతు గా నిలిచి వారందరరికి ప్రభుత్వం మెరుగైన నష్ట పరిహారం ఇవ్వాలని రైతులకు మద్దతుగా డిమాండ్ చేయనున్నారని తెలిపారు.

## ఇంజనీరింగ్ కోర్సులో మొదటి అడ్మిషన్ పొందిన టీనా కుమారి



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** టిజిఎఫ్సెట్‌లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులో అడ్మిషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. బుధవారం టీనా కుమారి అనే విద్యార్థిని మొట్టమొదట పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కోర్స్ డేటా సైన్స్ సబ్జెక్టు లో అడ్మిషన్ పొందారు. టీనా కుమారి గ్రామం చిన్నదన్వాడ, రాజోలి మండలం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందినవారు. ఈ మేరకు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్ టినా కుమారి కి అడ్మిషన్ పొందిన అక్నాలెడ్జ్మెంట్ ఆర్డర్ అందజేశారు. రామేశ్వర్, భరత్, నరేష్, మల్లికార్జున్ రెడ్డి, రవి లు ప్రిన్సిపాల్ తో పాటు అడ్మిషన్స్ ప్రక్రియ లో పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణ మాఫీ కి ప్రతిపాదనలు పంపిన జిల్లా కమిటీ




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి, 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. 2017 ఏప్రిల్ నుండి మార్చి 2024 మధ్య కాలములో చేనేత రుణాలు తీసుకున్న 54 మంది చేనేత కార్మికులకు సంబంధించిన రుణాలు రూ.27,12,971 లను మాఫీ చేసేందుకు కమిటి ద్వారా ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత శాఖ అర్ డి.డి.పద్మ, ఎ.డి బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్,నాబార్డ్ డి.డి.ఎం. షణ్ముఖ చారి, కో ఆపరేటివ్ సహకార అధికారి టైటస్ పాల్ , తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం వ్యాధులతో జర పైలం

**- పొంచివున్న సీజనల్ వ్యాధులు**
**- డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్**
**- జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యం పదిలం**






**మాగనూరు మేజర్ న్యూస్ :** అసలే వర్షాకాలం. పైగా సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలల్లో పారిశుధ్య సమస్యల కారణంగా మలేరియా, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్ వంటీ సీజనల్ వ్యాధుల వ్యాప్తికి కారణాలు కానున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతాయి. ఈసమయంలో వ్యాధులు సంక్రమిండంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముంది. సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఒక సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో అనేక వైరస్‌లు పెరిగి వ్యాప్తి అవకాశం ఉంటుంది. దీంతో ఈ సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రమాదం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పదిమందిలో నలుగురికి జలుబు, ఇద్దరికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ఈ వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి. దానికితోడు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పుల మధ్య రోగి నిస్సత్తువగా మారిపోతాడు. కొందరిలో ఒంటిపై దద్దుర్లు, వాంతులు, విరేచనాలూ కనిపిస్తాయి. మరికొందరిలో జలుబు వంటి లక్షణాలేవీ లేకుండానే జ్వరాలు వస్తుంటాయి. సాధారణంగా వీటిని విషజ్వరాలు అంటారు. ముఖ్యంగా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా ,టైఫాయిడ్ వంటి వ్యాధులకు తప్పనిసరిగా చికిత్స తీసుకోవాలి. వ్యాధుల ప్రభావం శరీరంలోని కణాలపై వైరస్ దాడిచేస్తుంది. వైరల్ ఫీవర్‌తో ముఖ్యంగా శ్వాస వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. వైరస్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటే నరాలపై దాడిచేస్తుంది. దీంతో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుంది. రోగి బలహీనంగా మారి ఆహారం పూర్తిగా తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వైరల్ ఫీవర్ రావడానికి కారణం గాలితో పాటు ఒక్కరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. చల్లదనం తీవ్రత పెరుగడంతో రక్త నాళాలు కుంచించుకుపోతాయి. దీంతో రక్త సరఫరా నెమ్మదిస్తుంది. రక్తంలో ఉండే తెల్ల రక్తకణాలు సంఖ్య క్రమంగా తగ్గడంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. అదేవిధంగా వర్షాకాలం కాబట్టి వానలో ఎక్కువగా తడవకుండా వానలో వెళ్తే గొడుగు, రెయిన్‌కోట్స్ తప్పనిసరిగా వాడాలి. ఎక్కువ చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజు పరిశుభ్రమైన కాచి, చల్లార్చిన నీటిని తాగడం మరి ఉత్తమం.



**అప్రమత్తంగా ఉండాలి.** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గర్లోని డాక్టర్‌ను సంప్రదించాలి. వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలి. దోమ తెరలను వినియోగించాలి. పూల కుండీలు, ఎయిర్‌కూలర్ల నీటి గొట్టాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి చల్లటివి కాకుండా వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి.

*– అఫ్రోజ్ పాషా, వైద్యాధికారి మాగనూర్.*

## బొమ్మన్ పాడ్ జెడ్పీ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలంలో ని బొమ్మన్ పాడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను బుధవారం జిల్లా కలె క్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, వారిలో ఎంత మంది విద్యార్థులకు ఆధార్ లింకేజీ పూర్తి అయిందని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఏ 1 కంప్లీట్ అయిందా ? లేదా ? అని అడిగారు. సామాన్య, బయో సైన్స్ క్లాస్ లను పరిశీ లించారు. ఖాన్ అకాడమీ ఫీజిక్స్ వాలాను విద్యార్థులకు బోధిస్తున్నారా ? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం పదో తరగ తిలో ఎంతమంది పాస్ అయ్యారని అడగగా 40 మంది లో 38 మంది విద్యా ర్థులు పాస్ అయ్యారని ఉపా ధ్యాయులు కలెక్టర్ కు తెలి పారు. ఈ సారి పదో తరగ తిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచిం చారు. తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. 9వ తరగతి లోని ఇంగ్లీష్ క్లాసును ఆమె పరిశీలించారు. విద్యా ర్థులకు మెనూ ప్రకారం భోజ నాన్ని అందించాలని ఉపా ధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశిం చారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యా ర్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధా రణ చేసిన తర్వాతే విద్యా ర్థులకు భోజనం వడ్డించాలని ఆమె సూచించారు. రోజూ వారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

## చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడండి

### - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





**ఐజ మేజర్ న్యూస్:** చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నానని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల కోసం విద్యార్థులు కాలినడకన గద్వాల కలెక్టరేట్ కు వెళుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు బుధవారం పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు గురుకుల పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రధానంగా పురుగుల అన్నం పెడుతున్నారని ప్రతిరోజు ఉప్పు నీటిని తాగుతున్నట్లు మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడంతో వ్యవసాయ పొలాల వెంట వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుంటున్నట్లు ఎమ్మెల్యే విజయుడు దృష్టికి విద్యార్థులు తీసుకొని వచ్చారు.ఈ సమస్యలను విని చలించిన ఎమ్మెల్యే విజయుడు చేతులెత్తి మొక్కుతాను విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించి నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను వేడుకున్నారు.గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల ను నిర్వీరం చేసేందుకు కుట్రపూరితంగా విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గురుకుల పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు అధిక శాతం ఉన్న వారి సంక్షేమం కోసం సమస్యలను పరిష్కరించడంలేదని విమర్శించారు.

## చిన్నారులకు టీకా కార్యక్రమం వాక్సినేషన్‌తోనే శిశు ఆరోగ్యం డాక్టర్ ఏ. స్వప్న



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు టీకా కార్యక్రమం నిర్వహించబడింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. స్వప్న పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆమె మాట్లాడుతూ, "పుట్టిన వెంటనే ప్రారంభమయ్యే టీకా ప్రక్రియ ప్రతి చిన్నారికి సమయానికి జరగాలి. ఇది వారిని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తుంది," అని తెలిపారు. డాక్టర్ స్వప్న మాట్లాడుతూ, "పుట్టిన శిశువుల నుంచి 10 ఏళ్ల వయస్సు వరకు ఉన్న చిన్నారులకు ప్రభుత్వం ఉచిత టీకాలు అందిస్తోంది. తల్లిదండ్రులు తమ బాధ్యతగా ఈ టీకాలు సకాలంలో వేయించాలి," అని సూచించారు. టీకాలు వేయించిన పిల్లలే భవిష్యత్‌లో ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె ఉద్ఘాటించారు. అనంతరం, ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ స్వప్న వివరించారు. ఈ కార్యక్రమంలో %ఏఎన్‌ఎం%లు, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాతపాలెం నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**కేటిదొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో శివాలయంలో నూతనంగా నిర్మించిన శివలింగం, నంది,గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠా,ధ్వజస్తంభ మహోత్సవంలో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..ఆమె మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ భక్తి శ్రద్ధలతో గ్రామంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించుకుని భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనిఆకాంక్షించారు. అనంతరం సరిత తిరుపతయ్యను గ్రామస్థులు సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,జమ్మిచేడు ఆనంద్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు, జనార్ధన్, నబీ సాబ్,జంగిలప్ప, గాజుల బాషా, ఆశప్ప, పరుశ, వెంకటేష్ గౌడ్,గోవింద్, వీరేష్,బసవరాజు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీలు వేయించండి బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న హెూలియ దాసరి బుడగ జంగాల కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని బుడగ జంగాల హక్కుల పోరాట సమితి గద్వాల జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప పేర్కొన్నారు. బుధవారం సంఘం సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షపు నీరు మురుగునీరు రోడ్లపై నిలిచి ఉంటున్నాయని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా స్పందించలేదన్నారు. ఓపెన్ డ్రైనేజీ కారణంగా వర్షపునీరు డ్రైనేజీ నీటి తో కలుషితమై దుర్వాసన వస్తుందన్నారు. దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. తెలంగాణ చౌరస్తా నుంచి కాలనీకి వెళ్ళేందుకు కల్వర్టు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ర్యాలంపాడు గ్రామం లో గ్రామానికి చెందిన రేషన్ కార్డు ప్రాసెసింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ధరూర్ మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు, పంచాయతీ కార్యదర్శి,విజయ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ తిమ్మప్ప, రంగారెడ్డి, రాముడు, నర్సింహులు, రాజశేఖర్, లక్ష్మన్న, తిమ్మప్ప, గ్రామస్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎళ్ళకొద్ది గా ఎదురు చూస్తున్న పేదల ఆకలి తీర్చేందుకే నూతన రేషన్ కార్డులు మంజూరు చేశాం....

**- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పది సంవత్సరాల నుండి నిరుపేదలు కళ్లలో వత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న తెల్ల రేషన్ కార్డుల కల రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుకు అర్హత ఉండి దరఖాస్తులు చేసుకున్న అనేక మంది పేద ప్రజలకు గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయలేదని దాని వల్ల వారు ఎంతో నష్టపోయారన్నారు. ఈ ప్రభుత్వం అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తుందని తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా కార్డులు ఇవ్వడంతో పాటు వారి అభిప్రాయాలను అడిగారు. స్పందించిన లబ్ధిదారులు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని 10 సంవత్సరాలు అయినప్పటికీ కార్డులు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పొందడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఆత్మకూరు మండలంలో కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడానికి స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు చేస్తే గట్టిగా కృషి చేసి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన 4 ఎకరాల స్థలం ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించారని అందుకు జిల్లా కలెక్టరు ను ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పేదలకు ఇప్పుడు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డుతో పాటు లబ్ధిదారులకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, వర్షాకాలంలో మూడు నెలల బియ్యం ఒకేసారి అందజేయడం జరుగుతోందన్నారు. ఆత్మకూరు మండలానికి ఇప్పుడు 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటికే ఉన్న 2000 కార్డుల వారికి కొత్తగా వారి కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా 565 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా కార్డు మంజూరు కానివారు ఉంటే మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు తెల్ల రేషన్ కార్డు లేనికారణంగా నష్టపోయిన ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తదితర పథకాలకు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. అంతే కాకుండా మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన ఆత్మకూరు, అమర్చింత మండలాలకు మంత్రి వర్యులు 400 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చాంద్ పాషా, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అనేక ప్రతికూల పరిస్థితుల్లో ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాలల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. బుధవారం టిఎస్ యుటిఎఫ్ తెల్కపల్లి మండల కమిటీ అధ్యక్షుడు కె. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం శ్రీధర్ శర్మ మాట్లాడుతూ చాలా చోట్ల గురుకులాలు షెడ్లలో నిర్వహిస్తూ ప్రతికూల పరిస్థితుల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని కనుక అట్టి పాఠశాలలో బోధన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని గెస్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మినిమమ్ టైం స్కేల్ అమలు చేసి వారిని రెగ్యులరైజ్ చేయాలని అశాస్త్రీయంగా ఉన్న విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి కలిగిస్తున్న గురుకుల పనివేళలు డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తడం విచారకరమని అయితే గత సంవత్సరం కేటాయింపులు జరిపిన టెండర్ ఏజన్సీలు నాణ్యమైన సరుకులు అందజేయకపోవడం కూడా ప్రధాన లోపమని కనుక తక్షణమే కొత్త టెండర్లు నిర్వహించి నాణ్యమైన సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సివిల్ సప్లైస్ నుండి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని గురుకులాల్లో కేర్ టేకర్లను హాస్టల్ వార్డెన్ లను నియమించి నైట్ డ్యూటీ హాస్టల్ డ్యూటీ ల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు జూలై 2023 నుండి అమలు చేయవలసిన పిఆర్సీ రిపోర్ట్ ను తక్షణమే బహిర్గతపరచి మెరుగైన ఫిట్మెంటుతో తెలంగాణలో రెండవ పిఆర్సీని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న డిఏ లను ప్రకటించాలని జిపిఎఫ్ డబ్బులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్ ఎం. చంద్రమౌళి ఎం రమేష్ ఆర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్ బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వార్డులో పర్యటన



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు పట్టణ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్ ఆధ్వర్యములో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్ బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులోని ప్రజలు మాట్లాడుతూ వాకిటి.శ్రీధర్ అని పిలిస్తే వాకిట్లో వాలిపోయే నాయకుడు శ్రీధర్ అని కొనియాడారు. దుర్భేద్యంగా ఉన్న వార్డును సుందరంగా తీర్చిదిద్దిన నాయకులు శ్రీధర్ అని మరోసారి శ్రీధర్‌ని గెలిపించుకొని మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని స్పష్టం చేశారు. వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ 30వార్డ్ విభజనలో అన్యాయం జరిగింది అని తాను ఎన్నికైన నాటికి ఈ ప్రాంతం ఔట్ స్కర్ట్ లో ఉండి రోడ్లు, విద్యుత్తు మంచినీటి సరఫరా డ్రైనేజీలు లేక చాలా ఇబ్బందిగా ఉండేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 2023లో తెచ్చిన 50కోట్ల (టియు ఎఫ్ఐడిసి) నిధుల ద్వారా అధికారులతో నాకు ఉన్న సానిహిత్యంతో అత్యధిక నిధులు సాధించి సి.సి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్తు, మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీళ్లు సమకూర్చి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపాము అని తెలిపారు. 30వార్డ్ నుండి మున్సిపాలిటీకి అత్యధిక రెవెన్యూ అందుతుందని కాబట్టి ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మిగిలిపోయిన పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, స్టార్.రహీమ్, ఇమ్రాన్, మురళీ సాగర్, నీలస్వామి, నందిమల్ల. రమేష్, బాగ్యరాజ్, జానంపేట. శ్రీనివాసులు, యుగంధర్ రెడ్డి, నందిమల్ల. సుబ్బు, సూర్యవంశం.గిరి, మేస్త్రీ. శ్రీను, అనిపటి. రాము, గోకం. శివ, రామకృష్ణ, ఎం.డి. మహబూబ్, బాలరాజు, కుమ్మరి. రామస్వామి, తోట. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎంసీ తాండకు సందర్శించి మృతుడు కాంగ్రెస్ కార్యకర్త కిషన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీకి కిషన్ నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచి వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పార్టీకి వెన్నెముక లాంటి కార్యకర్తలకు అండగా నిలిచి వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ,జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ ఆకస్మిక తనిఖీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** సామాజిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, సమయపాలన పాటించని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందుబాటులో ఉన్న మందుల సరఫరా గురించి తెలుసుకుని, అన్ని మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ తనిఖీలో వైద్యాధికారులు డాక్టర్ స్వప్న, డాక్టర్ శివ లీల, నర్సింగ్ ఆఫీసర్లు ఉఫత్, నిర్మల, ఫార్మసీ ఆఫీసర్ కుమారాచారి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్స్ ప్రిన్సిపల్ రాఘవేందర్



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్పాట్ అడ్మిషన్స్ కొనసాగుతున్నాయని పాఠశాల ప్రిన్సిపల్ రాఘవేందర్ తెలిపారు. ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మిగులు సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మోడల్ పాఠశాలలోని నాణ్యమైన విద్యను వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9885765688 నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## మాజీ సర్పంచ్ మృతిదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఆవుల బాగ్యమ్మ బుదవారం గుండెపోటు తో మృతి చెందారు. మండల నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాగ్యమ్మ పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాదిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన భానుప్రకాష్ రెడ్డి భార్య అరుణ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా, భానుప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య, యాదగిరి ,మాజీ సర్పంచులు చెన్నకేశవ రెడ్డి, విజయేందర్ రెడ్డి, కురుమూర్తి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, నాయకులు సత్యం యాదవ్, వెంకటేష్ యాదవ్, కృష్ణయ్య నాయుడు, మాసన్న, ప్రశాంత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులు తనిఖీ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ఏదుల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి కర్ణ శ్రీ తరిఖీ చేశారు డీలర్స్ అందరూ ఫర్టిలైజర్ లైసెన్స్ కలిగి ఉండాలని రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని సూచించారు అందుబాటులో ఉన్న యూరియా నిల్వను ప్రదర్శించాలని రైతులకు నాణ్యమైన ఎరువులు అమ్మాలని తెలిపారు రైతులకు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఈ పాస్ మెషీన్ ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన మానపాడు ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎస్ శ్రవణ్ కుమార్ పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య సల్మాన్ శివయ్య ఆంజనేయులు రామకృష్ణ పుల్లయ్య తదితరులున్నారు.

## విఎచ్‌పి జిల్లా అధ్యక్షులు సురేఖకు నామాజీ అభినందన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా నూతన విశ్వహిందూ పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికైన బి సురేఖ రాంబాబును బుధవారం నారాయణపేటలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగురావు నామాజి మాట్లాడుతు డాక్టర్ రాంబాబు అనతి కాలంలోనే హైందవ సమాజం ఉన్నతికి కృషి చేశారని అన్నారు. భర్త ఆశయ సాధన కోసం జిల్లా వి ఎచ్ పి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సురేఖకు అండదండగా నిలబడతామని తెలిపారు. ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు కె సత్య యాదవ్ ,పట్టణ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్ ,మండల బిజెపి మాజీ అద్యక్షుడు సాయిబన్న తదితరులు పాల్గొన్నారు.

## నది ఉధృతిని పరిశీలించిన ఎస్సై నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎగువ కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నారాయణపూర్ జలాశయం నుంచి 25 గేట్లు ఎత్తి దిగువ కృష్ణ నదికి నీటిని విడుదల చేయటం వలన మండలంలోని నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్ఎం .నవీద్ హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలోని పుష్కర ఘాట్ వద్ద నది ఉధృతిని ఎస్సై పరిశీలించారు. ప్రజలు ఎవ్వరూ కూడా ఆందోళన చెందకుండా అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ అధికారులకు లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం అందించి సహాయం పొందాలన్ని ఎస్సై నవీద్ తెలిపారు.

### ప్రభుత్వానికి దమ్మింటే కుల గణన లెక్కలు బయటపెట్టాలని
### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ డిమాండ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి దమ్మింటే, బీసీల కుల గణన రిపోర్టులను గ్రామాల వారిగా పంచాయతీ సచివాలయాల ముందు అంటించలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పేరిట రాజకీయాన్ని రప్పికట్టిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము అసలు రంగు బయటపడాలంటే దేశమంతా మాటలుగా చూడాలని చెబుతున్న తన రికార్డ్ బీసీ కుల గణన రిపోర్టుల ను వాస్తవ రికార్డులను గ్రామాల వారిగా బీసీ ఎంత మంది ఉన్నారు అనే విషయాన్ని ఆయా గ్రామాలలో బహిరంగంగా బయట పెట్టాలన్నారు చేసినకుల గణనతప్పుల తడక అని తేలి పోతుందన్నారు బీసీల లోకి చట్టవిరుద్ధంగా ముస్లింలకు 10% కల్పించడం సరైనది కాదన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్

### - సరైన ధ్రువపత్రాలు లేని 23 వాహనాలు సీజ్
### - వాహనాల తనిఖీలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా గద్వాల పట్టణం వైయస్సార్ చౌక్ నందు 40 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో చేపట్టిన వాహన తనిఖిలను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించారు. అందులో భాగంగా పోలీస్ అధికారులు చేపట్టిన వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, ట్రాఫిక్ ఉల్లంఘున నమోదు కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విసిబుల్, రెగ్యులర్ చెకింగ్ లో భాగంగా ఈ రోజు ఎల్ %ం% ఓ మరియు సాయుధ దళ బలగాల తో తనిఖీలు చేపట్టడం జరిగిందని, తనిఖిలలో భాగంగా వాహనాల ప్రాపర్ డాకుమెంట్స్ ను పరిశీలించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేపట్టడం తో పాటు ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ చలాన్స్ విధించి సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చెయ్యడం జరుగుతుందని, గద్వాల పట్టణం ఇంటర్ స్టేట్ బార్డర్ గా ఉన్నందున ప్రధాన కూడలి అయినా వైయస్సార్ చౌక్ లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఇప్పటి వరకు 55 వాహనాలను తనిఖీలు నిర్వహించి 4 డీడీ కేసులు నమోదు చేసి, నెంబర్ ప్లేట్, సరైన ధ్రువపత్రాలు లేని 23 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. అర్ధ రాత్రి వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ.వై. మొగిలయ్య,సి ఐ టంగుటూరి శ్రీను, పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ తో పాటు దరూర్,మల్దకల్ ఎస్సైలు, 35 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కిషన్ గూడా గ్రామానికి చెందిన ఎంబడి చెన్నమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. చెన్నమ్మ అంతిమ సంస్కారానికి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రూ. 5వేలు ఆర్థిక సహాయం భర్త చంద్రయ్యకు అందజేశారు.

## వడ్వాట్‌లో హెల్త్ క్యాంపు



**మాగనూర్ మేజర్‌న్యూస్:** టీబీ ముక్తుభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వడ్వాట్ పల్లె దవాఖానా లో మాగనూర్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామ ప్రజలకు ,రోగులకు బీపీ,షుగర్, టీబీ, హెచ్ఐవీ, సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన మందులు ఉచితంగా అందజేసినట్లు డాక్టర్ అఫ్రోజ్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాణి తేజస్విని, సంతోష, టీబీ స్టాఫ్ కేశవ్, బాలరాం, గోపాలకృష్ణ,ఎఎన్ఎం శారద, ల్యాబ్ టెక్నీషియన్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ మాదక ద్రవ్యాలపై అవగాహన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మాధక ద్రవ్యాలపై నారాయణపేట జిల్లా వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్, జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య, మాట్లాడుతూ మాదకద్రవ్యాల ప్రమాదాల గురించి ముఖ్యంగా గంజాయి గురించి మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యసనం ఒక సామాజిక అనారోగ్యం మరియు జీవితాలను నాశనం చేస్తుందని చెప్పారు యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మాదకద్రవ్య వ్యాపారులు ముఖ్యంగా యువకులని లక్ష్యంగా చేసుకుంటారన్నారు చదువుపై దృష్టి పెట్టి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్లు సంధ్య, లక్ష్మీకాంత్, కళాశాల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలులో మా జాతి విద్యార్థులకు తీవ్ర నష్టం

**జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : గ్యాంగ్ హన్మంతు**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో మాలల విద్యార్థి, యువకులకు కాలేజీ అడ్మిషన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో తీవ్ర నష్టం జరగుతుంది అని జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హన్మంతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక పోరాటాలతో మరొక్కసారి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ తక్షణమే ఉద్యమ కార్యాచరణ చేయవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ గత సంవత్సరం మనమందరం ఐక్యమత్యంతో ఉద్యమాలు చేసి మన ఐక్యతను మన బలాన్ని సమాజానికి చూపించాము.కానీ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కోసం ఇచ్చిన సూచనలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటించకుండా కాంగ్రెస్ పార్టీ తన అధికార దాహంతో మన జాతికి తీవ్ర నష్టం చేసింది అని మండిపడ్డారు.అలాగే ఎస్సీ వర్గీకరణ అమల్లో మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మన విద్యార్థి యువకులకు తీవ్రమైన నష్టం వచ్చేటట్లు చేశారన్నారు.కాబట్టి వచ్చే నెల ఆగస్టు 1వ తేదీ 2025 నాడు అన్ని జిల్లా కలెక్టర్లకు మరియు అన్ని నియోజకవర్గాల ఎంఎల్ఏలకు వినతి పత్రం ఇవ్వాలని ఇందులో ప్రతి ఒక్క మాలజాతి బిడ్డలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రైతుల పొలాలకు దారిచూయించాలి

**- రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంఆర్ఓకు వినతి పత్రం అందజేత**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ధ మండల పరిధిలోని లోకుర్తి గ్రామానికి చెందిన 30 కుటుంబాల రైతులకు వాళ్ళ పొలాలకు వెళ్లడానికి దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాలకు వెళ్లే మార్గంలో కొంతమంది రైతులు రాళ్లు అడ్డువేసి రైతులను పొలాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల తహసిల్దార్ తిరుపతయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ స్బందర్భంగా జిల్లా కార్యదర్శి గోపాల్ మాజీ ఎంపీటీసీ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు వరినాట్లు వేసుకోవడానికి కూడ వెళ్లకుండా దారి లేకుండా చేసిన విషయమై తహసిల్దార్ కు గతమూడు నెలలనుండి విన్నవించిన పాటించుకోకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే తహసిల్దార్ తిరుపతయ్య స్పందించి రైతులకు దారి చూయించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ వెంటనే సర్వేయర్‌ను మరియు ఆర్ఐని పంపించి రిపోర్ట్ తెప్పించుకొని రైతులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు వెంకటేష్, రవీందర్, సతీష్, శ్రీను పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి :



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ సమస్యలను ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప డిమాండ్ చేశారు బుధవారం నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు కామన్ సర్వీస్ రూల్స్‌ని అమలు చేసి డైట్ లెక్చరర్లుగా జూనియర్ లెక్చరర్లుగా మండల విద్యాధికారులుగా ప్రమోషన్స్ కల్పించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పాఠశాలల హేతుబద్ధీకరణ జీవో 25ని సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉన్నత పాఠశాలలో పని భారాన్ని అనుసరించి అదనపు పోస్టులను కేటాయించాలన్నారు. పెండింగ్ లో ఉన్న రిటైర్డ్ పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి 2023 జులై నుండి పి ఆర్ సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల ఉద్యమంలో భాగంగా ఆగస్టు 5 తారీఖున జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే

**- విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక విచారణ జరిపించాలని డిమాండ్**

**- కామన్ మెనూ పథకాన్ని అన్ని విద్యాసంస్థల్లో సమర్థవంతంగా అమలు చేయాలి**

**- రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**






**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడలో ఉన్న బిసి గురుకుల పాఠశాలలో వండిన భోజనం తిన్న అనంతరం సుమారు 110 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురవడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రభుత్వం ఎంతగా నిర్లక్ష్యం చేస్తోంది అనే దానికి ఇది మరో ఉదాహరణగా నిలిచింది. బుధవారం ఈ ఘటనపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (%ూదీవూ%) నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా %ూదీవూ% రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ, ఇలాంటి దారుణమైన ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఇరవై నెలలోనే రాష్ట్ర వ్యాప్తంగా 94మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారు కాకుండా నిత్యకృత్యంగా మారిన గురుకుల ఫుడ్ పాయిజన్ లపై ప్రభుత్వం కనీస స్పందించడంలేదు.ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే ధోరణి కొనసాగితే అది ఎంతో ప్రమాదకరం దురదృష్టకరం. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల ఆరోగ్య భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, జ్యోతిబాపూలే, కె.జి.బి.వి. గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన కామన్ మెనూ పథకాన్ని అన్ని విద్యాసంస్థల్లో సమర్థవంతంగా అమలు చేయాలని, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు పర్యవేక్షణను కఠినంగా కొనసాగించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. అద్దె భవనాల్లో, శిథిలావస్థలో నడుస్తున్న గురుకులాలకూ తక్షణమే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పక్కా భవనాలు నిర్మించాలని. అలాగే సంక్షేమ హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి గురుకుల పాఠశాల పక్కన అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ప్రాణాలకు విలువలేని విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇప్పటివరకు గురుకులలో చనిపోయిన విద్యార్థుల అందరి హత్యలు ప్రభుత్వ హత్యలే అని, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ తన దగ్గరే వున్నప్పటికీ గురుకులాల్లో ఇన్ని ఘటనలు జరుగుతున్నా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటు అని ప్రభుత్వం తక్షణమే స్పందించి డిమాండ్లను నెరవేర్చకపోతే %ూదీవూ% రాష్ట్రవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ, రాష్ట్ర కార్యసమితి సభ్యులు సౌమ్య, అర్జున్, నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారుబాబు,శంతన్,ప్రశాంత్, కల్వకుర్తి నగర కార్యదర్శి వంశీ,అనిల్, సాయి,భరత్, మల్లేష్ యాదవ్, ప్రసాద్ కుమార్, భాను, కీర్తన, కృష్ణవేణి, గాయత్రి,పల్లవి, విద్యార్థులు ఏబీవీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయండి

**- జిల్లా భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ మరియు మండల అధ్యక్షులు**



**ఐజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి మరియు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో, నాయకులు మరియు విద్యార్థులతో కలిసి, కొత్త బస్టాండ్ లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి మరియు గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి శివారెడ్డి పాల్గొన్నారు ,అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కానీ ప్రజల కష్టాల్లో మాత్రం "ఎలాంటి మార్పు లేదు", అందులోనూ "విద్యార్థుల పరిస్థితి మరీ ఘోరం". పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకోవాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో సరిపడా సీట్లు ఉండవు, అలా అని ప్రైవేట్ లో చేరితే చదువు పూర్తయ్యాక రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయదు. పై చదువులకు వెళ్దామంటే ఆర్థిక పరిస్థితుల కారణంగా, చదువుకోవడానికి వీలు లేక కూలి, నాలి చేసుకుని బ్రతకాలని, బడిబాట కాకుండా పనిబాట పట్టాల్సి వస్తుందని భయపడుతున్నారు. కానీ విద్యార్థుల నుండి మాత్రం కాళ్ళకు వేసుకొనే చెప్పులు మొదలుకొని జడలు వేసుకొనే రిబ్బన్ల వరకు అన్నిటి మీద పన్నులు మాత్రం వసూలు చేస్తుంది ప్రభుత్వం, కానీ ఆ పన్నుల్లో కొంత భాగం స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయమంటే మాత్రం ముఖం చాటేస్తుంది. సాధారణ అభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు స్కాలర్షిప్‌లు ఎంతో అవసరం. ప్రస్తుతం రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు వారి స్కాలర్షిప్‌లు విడుదల కాలేదని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు బాధపడుతున్నారు. ఈ స్కాలర్షిప్‌లు తమ విద్యా ప్రయాణాన్ని కొనసాగించేందుకు ఎంతో అవసరం. అందుకే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా స్కాలర్షిప్‌లను ప్రభుత్వం విడుదల చేయాలి. ఈ పరిస్థితి గనుక ఇలానే కొనసాగితే విద్యార్థుల యొక్క కోపానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూట, ముల్లె సదురుకుని పారిపోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, పులికల్ రాజశేఖర్, కె.మహేష్, రాజశేఖర్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు.నూతన కళాశాల కమిటి ఎన్నిక ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ప్రభుత్వం ముందడుగు వేయలేకుండా పోతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగానే మిగిలిపోయిందని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా సోయిలేకుండా కాలం గడుపుతున్నారన్నారు. ఒక పక్క అకడమిక్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని,కనీసం ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు అందరిని పరిస్థితి నెలకొందని తెలియజేశారు. గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో చదువులని విద్యార్థులు కొనసాగిస్తున్నాయని ఈ సంవత్సరం సగానికి సగం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలో మూసి వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని నీతి మాటలు చెప్తుందే కానీ వాగ్దానం అమలు చేయడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రతి శాఖ మంత్రిని నియమించిన ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రి లేక పోవడాన్ని ఏ విధంగా చూడవచ్చు? స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉంచుకొని విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం వారి యొక్క సొంత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అయ్యారని, ఇప్పటికీ విద్యాశాఖ పైన ఉన్నతాధికారులతో సమీక్ష చేయలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టరేట్ ముందు భారీ ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ ధనుష్ ఈశ్వర్ నవీన్ శివ బన్నీ రేహాన్ జగదీష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పేదవాడికి ఆత్మ గౌరవ ప్రతీక రేషన్ కార్డు : ఎమ్మెల్యే వంశీకృష్ణ



**వంగూరు మేజర్‌న్యూస్:** పేదవాడికి ఆత్మగౌరవ ప్రతీక రేషన్ కార్డు అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన బుధవారం వంగూరు చారగొండ మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ కావలసిన రేషన్ కార్డులు అందజేసి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదల ఇళ్లకు ఉచిత కరెంటును అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు.ఆడబిడ్డలకు ఆర్టీసీలో ప్రయాణాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరిటనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్‌కు సన్మానం



**మాగనూర్ మేజర్‌న్యూస్:** మండలంలోని వర్కుర్‌లో ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులుగా శంకర్ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి భీమప్ప,అనిల్ రెడ్డి, అశోక్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం మహోత్సవానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**కె.టి.దొడ్డి మేజర్ న్యూస్:** పాతపాలెం గ్రామం లో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలింగం, నంది, గణపతి,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడుని ఆలయ అర్చకులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, మోనేష్, ఎస్.రాము నాయుడు, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, డి.శేఖర్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి, మద్దిలేటి, చక్రిదర్ రెడ్డి, మహదేవప్ప, రంగస్వామి, ఆంజనేయులు, శ్రీనివాసులు, గోవర్ధన్, నరసింహులు, వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాయి కిరణ్ ఎంపిక




**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించిన వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అల్లీపూర్ గ్రామానికి చెందిన సాయి కిరణ్ ప్రకాష్ సబ్ జూనియర్స్ బాయ్స్ విభాగంలో బ్రాడ్ జంప్ లో పాల్గొని మొదటి స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. వచ్చే నెల ఆగష్టు 7వ తారీఖున జనగాం జిల్లాలోని ధర్మకాంచ స్టేడియంలో జరుగబోయే 4వ జావిలెన్ డే సెలెబ్రేషన్స్ %ద% కిడ్స్ అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొననుండి అని వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్ అథ్లెటిక్స్ కోచ్ నవీన్ తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడలో రాణించి రాష్ట్ర స్థాయి క్రీడలో రాణించడం పై తల్లితండ్రులు, గ్రామస్థులు, పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా 3వ మహాసభ వాల్ పోస్టర్ విడుదల

### - ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ నాగర్‌కర్నూలు జిల్లా మూడవ మహాసభల వాల్ పోస్టర్లు విడుదల ఆగస్టు 1, 2 వ తేదిలలో కల్వకుర్తి పట్టణంలో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని ఆంజనేయులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పాలకులను ఎప్పటికప్పుడు ఎండ కట్టడం జరుగుతుంది అని కొనియాడారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ్యులు గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ కామ్రేడ్ ఎం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొనడం జరుగుతుంది. ఒకటవ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు %=జ% బస్టాండు నుంచి కల్వకుర్తి పట్టణ ంలో %న్ణ% చౌరస్తా వరకు ఎర్రజెండాలతో డప్పులతో కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుంది కావున పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు దేశమోని బిచ్చయ్య గ్రామ శాఖ సెక్రెటరీ గడ్డిపోగుల మల్లేష్ రాజు ప్రసాద్ రామ్ చందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి.

### - అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ.

### - ఆగస్టు 13న వికలాంగుల సింహగర్జన సభను విజయవంతం చేయండి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను సాధించే దిశగా అడుగులు వేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నారు. గట్టు మండలంలోని ముచ్చోనిపల్లి గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అట్టడుగు వర్గాల పేద ప్రజల జీవితాలను ఏ దేవుడు మార్చలేదని, కేవలం మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన రాతను మార్చి హక్కులను కల్పించారని ఈ సందర్భంగా మహనీయుడి త్యాగాలను గుర్తించుకోవాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం రాజీలేని పోరాటం చేసి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహా మేధావి, పేద వర్గాల జీవితాలను వెలుగు నింపిన దేవుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా నెలకు వెయ్యి కోట్ల చొప్పున 18వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను పక్కదారి పట్టించి వృద్ధ వితంతు వికలాంగుల పెన్షన్ డబ్బులను ఎగగొట్టడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదని మండిపడ్డారు. నిస్సహాయ స్థితిలో ఉండి కేవలం పెన్షన్ మీదనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల, ఆసరా పెన్షన్ దార్లను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6వేలు అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4వేలు పెన్షన్ పెంచుతామని, కండరాల క్షీణత తీవ్రస్థాయి వైకల్యం ఉన్నా వారికి నెలకు 15వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ నేటికి దాని మాట నిలబెట్టుకోలేదని అన్నారు. పెన్షన్ దారుల పొట్టగొడుతూ ప్రభుత్వం దగా చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు మౌనం వహించడం దారుణమని అన్నారు. పెన్షన్ దారుల బాధలు, ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదని కనీసం ప్రతిపక్షాలు, పార్టీలకు కూడా కనబడవా అని ప్రశ్నించారు. వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్తామని, ఆగస్టు 13లోపు పెన్షన్ పెంచకపోతే హైదరాబాదులో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులతో మహా యుద్ధమే కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కిషోర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, జిల్లా కన్వీనర్ ఐజ రాజు, అధికార ప్రతినిధి అశోక్, మోషన్న, పరుశు రాం, వేమన్న,మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న,డేవిడ్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏసోబు, చిన్నపాడు ఆంజనేయులు, ఇమ్మానియేల్,జయరాజు, కళామండలి అధ్యక్షులు చరణ్ డప్పు కళా మండలి అధ్యక్షుడు రంగస్వామి, జీవన్, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిపిఎస్ పాఠశాలల ఏర్పాటుకు నిధులు మంజూరు. విద్యా కమిషన్ ఛైర్మన్



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పోల్కంపల్లి మండల కేంద్రానికి మంజూరైన టిపిఎస్ పాఠశాలలకు 15 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి తెలిపారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల తోపాటు పోల్కంపల్లి ఉన్నత పాఠశాలనువిద్యా కమిషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఎంసి కమిటీ తో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిఎస్ పాఠశాలల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలకు కావలసిన స్థలం గురించి చర్చించడంతోపాటు పాఠశాలకు కావలసిన రెండు బస్సులు కొనుగోలు చేయుటకు ముళ్ళ చెట్లను తొలగించడంతోపాటు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టుటకు తీర్మానం చేయడం జరిగింది. అనంతరం ప్రీ ప్రైమరీ తరగతుల పరిశీలన ప్రీ ప్రైమరీ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ గోపాల్ ఈ రామచందర్ ఏ ఈ కోటేశ్వరరావు ఇన్చార్జి ఎంఈఓ మురళీ మోహనా చారి అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ శశాంక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు లింగమయ్య దీప తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డిఆర్డిఓ చిన్న ఓబులేసు



**చారకొండ: మేజర్‌న్యూస్ :** మొక్కల పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండలంలోని డిఆర్డిఓ ఓబులేసు అన్నారు. మండలంలోని జూపల్లిలో బుధవారం డిఆర్డిఓ చిన్న ఓబులేసు ఆకస్మికంగా తనిఖీ చేసి సందర్శించారు.మహోత్సవ కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టి లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని డిఆర్డిఓ చిన్న ఓబులేసు అన్నారు. వృద్ధాప పెన్షన్లు అందిస్తున్న పోస్టుఆఫీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోస్టాఫీస్ సేవలు పునరుద్ధరణ సందర్భంగా సేవలు వినియోగంపై పరిశీలించి, సేవలు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ఉన్నాయని వివరించారు. గతంలో వేలిముద్ర ద్వార పించ్ పోందె వృద్ధులకు మరింత సులభతరంగా ఐరిస్ ద్వార సేవలు పొందవచ్చు అని తెలిపారు. నూతన సాఫ్ట్వేర్పై బిపిఎంను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రాథమిక ఉప కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలపై సంబందిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం గ్రామంలో నర్సరీని. రహదారివెంట నాటిన మొక్కలను ఎపిఓ ఉపాధి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఉపాధి అధికారులను ఆదేశించారు. మొత్తం 60 వేల మొక్కలు నాటి. ఇంటింటికి మొక్కలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎపిజి లక్ష్మయ్య, బిపిఎం దేవేందర్, ప్రాథమిక ఉపకేంద్రం వైద్యురాలు ప్రియాంక, ఉపాది అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
31 జులై 2025

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి.!



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కె టి దొడ్డి కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, ఊరేగింపు కార్యక్రమం ఆగస్టు నెల 23వతేదిన కేటిదొడ్డిలో 24 వ తేదీ కొండాపురం గ్రామాల్లో జరుపుకొనుటకు కేటి దొడ్డి సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ని పర్మిషన్ కోరగా ఎస్సై సానుకూలంగా స్పందించి ఎవరికి ఇబ్బంది కలగకుండా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రబోధ సమితి వారికి తెలియజేశారు. గత సంవత్సరం లాగానే వేడుకలు ఘనంగా చేసుకోమని సూచించారు. ఎస్ఐ కి త్రైత సిద్ధాంత గ్రంథాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక కె టి దొడ్డి కమిటీ అధ్యక్షుడు, రేణప్ప ప్రసాద్, వీరేశ్, బలగేరీ వీరన్నలు పాల్గొన్నారు.

## వెదజల్లే పద్ధతి లాభదాయకం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వరి సాగులో రైతులు విత్తనాలు వెదజల్లే పద్ధతి పాటిస్తే లాభదాయకంగా ఉంటుందని ఏ డి ఏ పూర్ణ చంద్రారెడ్డి అన్నారు. టీవీ మండలంలోని రాకొండ లో బుధవారం రైతు అమరేందర్ రావు వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరి పొలాన్ని ఏ డి ఏ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులతో మాట్లాడుతూ వరి విత్తనం వెదజల్లే పద్ధతి లాభ సాటిగా ఉంటుందని వివరించారు. ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని అరగిద్ద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ వెంకటేష్ నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత గ్రామానికి చేరుకుని మృతదేహాన్నికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ నర్సింహులు,అడవి లక్ష్మణ,మహ్మద్ ఆలీ,బాలకృష్ణ, ఉస్సేన్,కావలి నర్సింహులు, అడవి ఆంజనేయులు, చిన్న గురప్ప,గడ్డం బసన్న,బజారి,వాలీసాబ్,హన్మంతు, బడేన్న తదితరులు ఉన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ జాబ్ ఓరియంటేషన్ ట్రైనింగ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ (అటానమస్) కళాశాలలో టి యస్ కె సి సౌజన్యంతో లి %ఖవీజుజుణ% ఉమీడ్ ఉమెన్ ఎంపవర్మెంట్ వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు జాబ్ ఓరియంటేషన్ శిక్షణ ను గురువారం నిర్వహించారు.జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,విద్యార్థినిలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రతి ఒక్క విద్యార్థిని తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్యోగ నైపుణ్యాలు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగం పొందడానికి ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శారీరకంగా మరియు మానసికంగా పోటీ పరీక్షలలో కూడా ఉద్యోగాలు పొందడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు టి ఎస్ కే సి మెంటర్ పి. స్వరూప,ఉమీద్ ఉమెన్ ఎంపవర్మెంట్ ట్రైనింగ్ ఫెసిలిటేటర్స్ నందిని, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు కల్యాణ లక్ష్మి %ౖ% షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురంమండలకేంద్రం లోని మార్కెట్ యార్డ్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు, మహిళలకు ఉచిత ప్రయాణం,2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు, ఈ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర పక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు పావని,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, వెంకటనారాయణ, వడ్డేకృష్ణ , జగదీష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం, వడ్డే రాములు , హనుమాన్ రావ్, నాగన్న యాదవ్, రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం సీపీఐ నిరంతర పోరాటం

**- సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు.**




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, హోమ్ శాఖ మంత్రి అమిత్ షాకు నక్సలైట్లను అంతం చేయడం ఉన్న శ్రద్ధ ఉగ్రవాదులపైన లేదని, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె విజయ రాములు విమర్శించారు. వందేళ్లుగా దేశం కోసం ప్రజలకోసం నిరంతరంగా అనేక త్యాగాలు పోరాటాలు చేస్తున్నటువంటి ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని ఆపార్టీ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ధరూర్ మండల సిపిఐ మహాసభ ఈశ్వర్ అధ్యక్షతన రేవులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర సమితి సభ్యులు కే. విజయా రాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తను చెప్పినట్లు వింటనే దేశ భక్తులు లేదంటే దేశ ద్రోహులంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇన్నేళ్ళు దేశాన్ని పాలించిన వాళ్ళు, దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన వారు ఎలా దేశ ద్రోహులైనారని బిజెపిని నిలదీశారు ప్రతి పక్ష పార్టీలు ఇప్పుడు ప్రశ్నించకుండా బీజేపీ గొంతు నొక్కుతుందని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని పేర్కొన్నారు. ధరలను పన్నులను పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేసే బీజేపీ నీతి కథలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. జిల్లా లో పెండిగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తీ చేయాలని కోరారు. జూరాల ర్యాలంపాడు ప్రాజెక్టులను పునర్నిర్మాణం చేయాలని కోరారు. ఆగస్టు 7వ తేదిన గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలకు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా ఏళ్ళప్ప ఆంజనేయులు, సి. గడ్డం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు గా కే ఆంజనేయులు, మల్లేష్,డోలు ఆంజనేయులు , నాగరాజు, పల్లెన్న,జమ్మన్న, వెంకటన్న, నరసింహులు, సిద్దప్ప తదితరులను ఏక గ్రావంగా ఎన్నుకున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి ఈశ్వర్ తెలిపారు.

## ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీకి కలెక్టర్ ఆదేశం





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గద్వాల్ మండలంలోని గోనుపాడు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, త్రాగునీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఇప్పటి నుండే ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా వారి హాజరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదువుపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన తనిఖీలో మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంతో, ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారువంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం, ఆరోగ్యం అందించాలని, ఇట్టి విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. యుడైస్ ఎంట్రీలు సమయానికి అప్డేట్ చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రకులాల ఆధిపత్యపోరును ఎదుర్కొంటాం-పియు బీసీ విద్యార్థులు




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీలకు వివిధ రాజకీయ పార్టీలో అగ్రవర్ణ నాయకుల ద్వారా జరుగుతున్న అవమానాలను, అన్యాయాలను, దాడులను వెంటనే ఆపివేయాలని విద్యార్థి సంఘం నాయకులు బుధవారం పాలమూరు విశ్వ విద్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. దీంట్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడుతూ ,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చడం వీలుకాదని చెప్పిన మాటను ఖండిస్తూ పాలమూరు పర్యటనకు వచ్చి బిజెపి కార్యవర్గ సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ను డీకే అరుణ మరియు రామ్ చంద్ర రావు ముందు ఉండి అవమానపరచడం సరైన పద్ధతి కాదని బీసీ నాయకులని రాజకీయంగా ప్రోత్సహించాల్సిన వీరు రాజకీయంగా అణిచివేతకు గురిచేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రేవంత్ రెడ్డి బట్టలు ఉతికే శంకరును ఎమ్మెల్యే చేశామని చాపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని మంత్రిని చేశామని ఎగతాళిగా మాట్లాడటానికి యూనివర్సిటీ విద్యార్థులుగా ఖండించడం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం ముఖ్య నాయకుడు బడేసాబ్ మాట్లాడుతూ ,బీసీలను రాజకీయంగా ఎదగనివ్వండి లేదంటే మీ రాజకీయ పార్టీలను భూస్థాపితం చేసే బాధ్యత బీసీలు తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ముఖ్య నాయకులు రవీందర్ ,సుభాన్ ,దేవరాజు ,శ్రీను ,హరిచంద్ర, కాశి తదితర నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# భూ సేకరణ కోసం రైతులతో మాట్లాడిన రెవెన్యూ అదనపు కలెక్టర్ కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అదనపు కలెక్టర్( రెవెన్యూ) ఏనుగు నరసింహారెడ్డి, ఆర్డివో ఇ. నవీన్, ఏ డి సర్వే కిషన్ రావు , తహసీల్దార్ (మహబూబ్ నగర్ రూరల్) బి. శ్రీనివాస్, మండల సర్వేయర్, రైల్వే ఇంజనీరింగ్ విభాగం ఈఈ, భూ సేకరణ రైల్వే సిబ్బంది తో కలిసి బుధవారం మహబూబ్ నగర్ నుంచి ధోన్ వరకు రైల్వే డబ్లింగ్ లైన్ కోసం భూ సేకరణ కొరకు అల్లీపూర్, ధర్మాపూర్, జన్నప్పపల్లి, రామచంద్ర పురం, మాచన్ పల్లి గ్రామ లను సందర్శించి భూ సేకరణ లో భూ కోల్పోయే రైతులతో మాట్లాడటం జరిగింది. భూ సేకరణ కు రైతులు సహకరించాలని కోరారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి-ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని,మూఢ నమ్మకాలను నమ్మవద్దని,బాల్య వివాహాల నిర్మూలనకు,బాలకార్మిక వ్యవస్థల నిర్మూలనకుప్రతి ఒక్కరు కృషి చేయాలని,చట్టం ముందు అందరూ సమానులేనని, అంటరానితనం నేరమని,ఎవరైనా కుల వివక్షచూపిన, అంటరానితనం పాటించిన వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు టి సుచిత్ర ఎంపిక



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించిన వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అల్లీపూర్ గ్రామానికి చెందిన టి. సుచిత్ర టి రాజు సబ్ జూనియర్ గర్ల్స్ విభాగంలో 60మీటర్ల పరుగుపందెంలో మరియు బ్రాడ్ జంప్ లో పాల్గొని మొదటి స్థానాలలో గెలుపొంది 2 రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. వచ్చే నెల ఆగష్టు 7వ తారీఖున జనగాం జిల్లాలోని ధర్మకాంచ స్టేడియంలో జరుగబోయే 4వ జావిలెన్ దే సెలెబ్రేషన్స్ %ు% కిడ్స్ అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొననుంది అని వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్ అథ్లెటిక్స్ కోచ్ నవీన్ తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడలో రాణించి రాష్ట్ర స్థాయి క్రీడలో రాణించడం పై తల్లితండ్రులు, గ్రామస్థులు, పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ ని మర్యాద పూర్వకంగా సన్మానించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ ని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మిచేడు ఆనంద్, శెట్టి ఆత్మకూరు లక్ష్మన్, బాలకృష్ణ నాయుడు, కృష్ణారెడ్డి, బల్గేర బజారన్న, పటేల్ శ్రీనివాసులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్సై విజయ్ కుమార్.



**మద్దూర్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మద్దూర్ పట్టణ కేంద్రంలో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రజలను, కూలీలను,చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ డ్రైవర్లకు హెచ్చరించారు. ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బుధవారం ఉదయం మద్దూరు టౌన్ లో కూలీలను తరలిస్తున్న మూడు గూడ్స్ వాహనాలను పోలీసులు పట్టుకొని జరిమానా విధించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలని, వాటిలో ప్రజలను, కూలీలను, చిన్నపిల్లలను, రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రవాణా నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలని, మీ ప్రాణాలు మీ చేతిలోనే ఉన్నాయని, గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ కూలీలకు వివరించారు.

## ఆర్డీఎస్‌కు నీటిని వెంటనే విడుదల చేయండి

**ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి చర్చలు జరిపిన సంపత్ కుమార్**



**ఐజ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవెల్లి మండలం లోని వల్లూరు గ్రామం వద్దగల ఆర్డీఎస్ కెనాల్ నీ పరిశీలించి ఆ ప్రాంత రైతులతో మాట్లాడి ఆర్డీఎస్ కాలువను అనుకొని ఉన్న పంట పొలాలకు నీరు అందకపోవడంతో వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే లిఫ్టు నుంచి నీటిని విడుదల చేసి ఆ ప్రాంత పంట పొలాలకు నీటిని అందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులని ఆదేశించిన ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ సంపత్ కుమార్ మరియు వీరి వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉప్పరి దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ గారు,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ కమిషన్ మెంబర్ పల్లి సతీష్ రెడ్డి, జోగులాంబ దేవాలయ కమిటీ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి, ఎర్రవెల్లి మండల అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్, మరియు నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇటీవల కురుస్తున్న వర్షాలకు,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని రుద్రారం,కొండాపూర్,నవాబుపేట గ్రామాలలోని ప్రాథమిక ఉపకేంద్రాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వర్షాకాలంలో చాలా రకాలైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,తగిన జాగ్రత్తలు పాటించి వ్యాధులు బారిన పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జ్యోతి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని నారాయణపేట జిల్లా శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు బుధవారం ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థుల యొక్క ఎఫ్ ఆర్ ఎస్ ను పరిశీలించారు ప్రతిరోజు ఎఫ్ ఆర్ ఎస్ పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి 575 మార్కులకు పై సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ కు సూచనలు ఇచ్చారు పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు వచ్చేటట్లు చూడాలని తెలియజేశారు విద్యార్థులు తయారు చేసినటువంటి మరియు క్రాఫ్ట్ కు సంబంధించి మనోహర్, హర్షద్ ఖాన్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్, కాంప్లెక్స్ గౌరమ్మ, ఊట్కూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, నాగరాజ్, గజలప్ప, మనోహర్, హర్షద్ ఖాన్, చంద్రశేఖర్, నరేష్, శేఖర్, యాసిన్ బేగం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాయినింగ్ రిపోర్టు ను ఆపాలని తహశీల్దార్ కు వినతి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా సత్యనారాయణ తండ్రి కృష్ణయ్య అని వ్యక్తి జాయినింగ్ రిపోర్టు ఆపాలని గురురావులింగంపల్లి గ్రామస్తులు బుధవారం తహసిల్దార్ నాగలక్ష్మి కి వినతి పత్రాన్ని అందించారు. ఏ రూల్ ప్రకారం వీఆర్ఏ ఉద్యోగం సంపాదించాడని తహసీల్దార్ ను వివరాలు అడిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సత్యనారాయణ అనే వ్యక్తి మా గ్రామానికి సంబంధించిన వ్యక్తి కాదని వారి తాత తండ్రులు కూడా ఇక్కడి వారు కారని అక్రమ ఉద్యోగం సంపాదించిన వ్యక్తిపై విచారణ జరిపించి చట్ట ప్రకారమైన చర్యలు తీసుకొని ఆయన యొక్క జాయినింగ్ రిపోర్ట్ ను ఆపాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో చాలా మంది నిరుద్యోగ యువకులు అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తాసిల్దారును వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో లక్ష్మణ్, ఆంజనేయులు, రాజు గౌడ్ గ్రామస్తులు తదితరులు

## మందకృష్ణను కలిసిన రామగిరి గ్రామస్తులు



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని పరిధిలోని రామగిరి గ్రామస్తులు బుధవారం వనపర్తి జిల్లా ఆత్మకూరులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను కలిశారు, రామగిరి గ్రామస్తులు ఎం ఎస్ పి జిల్లా కన్వీన ఆర్ గూట విజయ్ ఆధ్వర్యంలో వెళ్లారు, గ్రామంలో కొందరు అగ్ర కులస్తులు అధిపత్యం చెలిస్తూ మాదిగ కులస్తులను వేధిస్తున్నారని, అక్రమ కేసులు నమోదు చేశారని మందకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఆగస్టు 2 తర్వాత అక్రమ కేసులు ఎత్తివేసేందుకు కార్యక్రమం తీసుకుంటామని మంద కృష్ణ తెలిపారని గ్రామస్తులు పేర్కొన్నారు.

## శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఈశ్వర దేవాలయం లో బుధవారం శ్రావణ మాసం సందర్భంగా శివుడికి మరియు అమ్మవారికి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ శెట్టి దంపతులు ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమయిన కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు,భక్తులు,గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిడు గుర్తి గ్రామానికి చెందిన అవ్వకోలా బలరాం అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్య శాఖ, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి బాధితుని కుటుంబ సభ్యులకు బుధవారం ఎల్‌ఓసి అందజేశారు. అవ్వకోలా బలరాం అనారోగ్యంతో బాధపడుతున్నాడని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వారికి 5 లక్షల, రూపాయల ఎల్‌ఓసి ప్రోసిడింగ్ అందజేశారు.ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. యగ్నేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, మైనారిటీ నాయకులు అర్ఫత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### - చిన్నమందడిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**పెద్దమందడి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామానికి చెందిన పద్మమ్మ భర్త కురుమూర్తి, శాంతమ్మ భర్త రాములు కు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం భూమిపూజ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతున్నాయని మంజూరైన ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలకు వచ్చి నూతన వస్త్రాలను అందించి శుభాకాం క్షలు తెలియజేస్తారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తెలిపారు కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగానికి ప్రాణం... ప్రణవం అంబేద్కర్

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**ఐజ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన ప్రణవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం రోజు గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామంలోని భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడిచే విజ్ఞాన భాండాగారం బాబాసాహెబ్ అంబే ద్కర్. ఎదిగిన మానవవికాస రూపం బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి ప్రాణం ప్రణవం అంబేద్కర్. చదువుల సారం ప్రగతికి ద్వారం జ్ఞానాకారం అంబేద్కర్ అని అన్నారు. చిన్నతనంలో సమాజం చిన్నతనం చేసేస్తుంటే ఉన్నతి చేరే మార్గం విద్యని ఎన్నుకొని అడుగేసాడు. పుస్తకమొక్కటి నేస్తం తనకని విడువక నడకను సాగించ తిట్టినోళ్ళే పొగడేవేళ గిరి శిఖరంలా నిలిచాడు. కులమతాలనే కుళ్ళే ఎరుగని నవ సమాజమే కోరాడు. కోరుటెగాక క్రియాశీలిగా అహర్నిశలు శ్రమియించాడు అని కొనియాడారు. అన్యాయాన్ని ఎదిరించేందుకు న్యాయశాస్త్రమును చదివాడు. మార్గదర్శిగా నడిపించేందుకు నాయకుడయ్యి వెలిగాడు. దేశములెన్నో తిరిగాడు. భాషలనెన్నో నేర్చాడు. క్షణము క్షణమునా కణాము కణమునా జ్ఞానదృష్టినే నిలిపాడు. భారత రత్నై భారతజాతికి తలమానికమై నిలిచాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కొలువుదీరిన ఆత్మకూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం

- మార్కెట్ కమిటి నూతన పాలక మండలి ఘనంగా ప్రమాణ స్వీకారం
- పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మంత్రి డా.వాకిటి శ్రీహరి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** బుధవారం ఆత్మకూరు మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటి నూతన పాలక మండలి సభ్యులను జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ అబ్దుల్లా కొత్వాల్, మాజీ క్రికెటర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు అజారుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆత్మకూరు మార్కెట్ కమిటి చైర్మన్ గా యం.డి. రాహమతుల్ల, వైస్ చైర్మన్ గా కృష్ణా రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా 12 మంది పాలక మండలి సభ్యులు ఎన్. వెంకటయ్య, యం. నరేష్, మణెమ్మ, ఎన్. సత్యన్న, ఎస్. శ్యాం కుమార్, టి. రవికాంత్, డి. మోహన్, యం. కమలాకర్ గౌడ్, యం. అరవింద్ రెడ్డి, విష్ణు, బి.గోవర్ధన్, టి.రాజు సైతం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రామ్ భూపాల్ రెడ్డి, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో యూరియాను ఎంఆర్పీ ధరలకు మించి అమ్మితే చర్యలు తప్పవు

- ఖిల్లాగణపురంలో స్వయంగా ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్
- వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** బుధవారం ఖిల్లా ఘనపూర్ మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణల్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని అన్నారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. రైతులకు అవసర మైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని, అవసరానికి మించి ఎరువులు ఇచ్చి లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమ్మిన ప్రతి ఎరువు బస్తా పూర్తి వివరాలు రికార్డులో ఎంట్రీ చేయాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు సమయానికి విధులలో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్‌సిలో ఈడిడి రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ ప్రసవాలపై ఆరా తీశారు. గర్భిణీలకు పౌష్టికహారాంపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణుల ఎ.ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముందు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీవోకు సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటివి పాజిటివ్ రిపోర్టు వస్తె ఎలిజా పరీక్షలకు టిహబ్‌కు రక్త నమూనా పంపించాలని ఆదేశించారు. పాము, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఖిల్లాఘన్పూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో, ఇతర అధికారులు ఉన్నారు.

## నూతన రేషన్ షాప్‌డీలర్‌కు నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి




**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలం లోని అప్పంపల్లి గ్రామానికి చెందిన నూతన రేషన్ డీలర్ గా టి.స్వాతి సీతన్న కు దేవరకద్ర నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. రేషన్ డీలర్ కోసం పలువురు వ్రాత పరీక్ష రాయగా టి .స్వాతి ఎంపిక కావడంతో నూతన రేషన్ డీలర్ నియామక పత్రాన్ని టి స్వాతికి ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం లబ్ధిదారులకు సక్రమంగా రేషన్‌బియ్యం సరుకులు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియామక పత్రం అందజేసిన వారిలో టి పి సి సి కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అప్పంపల్లి గ్రామ అధ్యక్షులు బోయ నర్సింలు లక్ష్మీ దొడ్డి రాఘవేందర్ రెడ్డి పోలీసు రఘు ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757